RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక :328- పేజీలు :8- వెల :రూ :3- గురువారం 18, ఏప్రిల్ 2024

## నేత్రపర్వంగా భద్రాద్రి సీతారాముల కళ్యాణం.



భద్రాచలం - వాస్తవ తెలంగాణ : శ్రీరామ నవమి భద్రాచల క్షేత్రంలో బుధవారం సీతారాముల కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. కళ్యాణం సందర్భంగా సీతారామచంద్రస్వామి వారలకు ప్రభుత్వం తరఫున రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం తెల్లవారు జామునే ఆలయ ద్వారాలను తెరిచి అర్చకులు.. రామయ్యకు సుప్రభాత సేవ జరిపారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు, మంగళ శాసనం, అభిషేకం ఆ తర్వాత ధ్రువమూర్తులకు కల్యాణం నిర్వహించారు. తర్వాత కల్యాణ మూర్తులను పల్లకీలో ఉంచి మంగళవాయిద్యాల మధ్య మిథిలా మైదానంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేశారు. రజత సింహాసనంపై సీతారామచంద్ర స్వాములను ఆసీనులను చేశారు. తిరువారాధన, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం నిర్వహించి మండప శుద్ధి చేశారు. 'యుంజానహః ప్రథమం' అనే మంత్రాని పఠిస్తూ వేద పండితులు ప్రజా సంపత్తర్థ్యం 'శ్రీయం ఉద్వాః హిష్షే' అన్న సంకల్పంతో స్వామి వారికి ఎదురుగా సీతమ్మను కూర్చోబెట్టి కన్యావరణలు జరిపారు. మోక్షబంధం, ప్రతిసర బంధనం, ద్వితీయ సువర్ణ యజ్ఞోపవీత ధారణ గావించారు. వధూవరుల వంశ గోత్రాలకు సంబంధించి ప్రవరలు వినిపించారు. అనంతరం ఆశీర్వచనం, పాద ప్రక్షాళన, పుష్పోదక స్నానం జరిపి వరపూజ కార్యక్రమం జరిపారు. కల్యాణం సందర్భంగా సంప్రదాయబద్ధంగా భక్తరామదాసు చేయించిన పచ్చల పతకం, చింతాకు పతకం, కలికితురాయి, రామమాడ తదితర ఆభరణాలను రామయ్యకు, సీతమ్మకు, లక్ష్మణ స్వామికి ధరింపజేశారు. అర్చక స్వాములు స్వామి వారికి నూతన వస్త్రాలను అలంకరించారు. అభిజిత్ లగ్నం సమయంలో సీతారాముల ఉత్సవమూర్తుల శిరసుపై జీలకర్రబెల్లం ఉంచి.. అనంతరం భక్తరామదాసు చేయించిన మంగళ సూత్రాలతో సూత్రధారణ, తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు. కల్యాణ వేడుకలో వేలాది మంది భక్తులు వీక్షించి పరవశించి పోయారు. కల్యాణం జరిగిన మిథిలా మైదానంతో ఆలయ పరిసరాలన్నీ రామనామస్మరణతో మార్మోగాయి. కల్యాణోత్సవంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహా, హైకోర్ట్ జడ్జి భీమపాక నగేష్‌ రామయ్య కల్యాణాన్ని వీక్షించారు. కల్యాణ వేడుక సందర్భంగా మిథిలా స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం పట్టాభిషేక కార్యక్రమం జరుగనున్నది.

## మండుతున్న ఎండలు..

### ఈ జిల్లాల్లో మూడు రోజుల దాకా ఎల్లో అలర్ట్



హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ : తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలను దాటేశాయి. పలు మండలాల్లో తీవ్ర వడగాలులు కూడా వీస్తున్నాయి. ఇదిలా ఉంటే రాగల మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు మరో 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గురు, శుక్రవారాల్లో పలు జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. గురువారం కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో వడగాల్పులు వీస్తాయని పేర్కొంది. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ మూడు రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కాగా, మన్నార్ గల్ఫ్ నుంచి అంతర్గత తమిళనాడు, రాయలసీమ మీదుగా దక్షిణ తెలంగాణ వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ద్రోణి ప్రభావంతో బుధ, గురు, శుక్రవారాల్లో పలు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## జనసేన అభ్యర్థులకు బీ ఫాంలు అందజేసిన పవన్..



అమరావతి - వాస్తవ తెలంగాణ : ఎన్నికల కదనరంగలో కూటమి నేతలు దూసుకెళ్తున్నారు. ఓ వైపు టీడీపీ అధినేత చంద్రబాబు.. మరోవైపు జనసేన అధినేత పవన్ కల్యాణ్.. బీజేపీ చీఫ్ పురంధేశ్వరి ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. జిల్లాల్లో వరుస పర్యటనలతో కేడర్‌ను ఆకట్టుకునేలా వ్యూహాలకు

## ఖమ్మం పార్లమెంట్ పరిధిలో సమన్వయకర్తలను నియమించిన కేటీఆర్



హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమన్వయకర్తలను నియమిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు సమన్వయకర్తలను కేటీఆర్ నియమించారు. నిన్న మెదక్, కరీంనగర్, జహీరాబాద్, పెద్దపల్లి, నిజామాబాద్, భువనగిరి, నల్లగొండ, నాగర్‌కర్నూల్, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాలకు సమన్వయకర్తలను ప్రకటించిన సంగతి తెలిసిందే.

## కాంగ్రెస్‌ను టచ్ చేస్తే..

### బీఆర్ఎస్ పునాదులు కూడా లేకుండా చేస్తాం- కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి




హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ : కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కూడా ఉండదని.. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఘాటుగా స్పందించారు. దోపిడీ సొమ్ముతో కేసీఆర్ తమ పార్టీ ఎమ్మెల్యేలను కొనాలని చూస్తున్నారా అంటూ ప్రశ్నించారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీని టచ్ చేస్తే... హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పునాదులు కూడా లేకుండా చేస్తామంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. నల్గొండ పట్టణంలో పర్యటించిన సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. పర్యటనలో భాగంగా.. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం.. శ్రీరామనవమి వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 30 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తామంటున్నారని.. కానీ తాము వద్దంటున్నామని కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. తాము తలుచుకుంటే కనీసం 9 మంది ఎమ్మెల్యేలు కూడా బీఆర్ఎస్ పార్టీలో ఉండరని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి లిల్లీ పుట్ అంటారా అంటూ కేసీఆర్ మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి.. ప్రజల నుంచి వచ్చిన నాయకుడని.. దొంగ పాస్‌పోర్టులు తయారు చేయలేదన్నారు. కూతురు జైలుకు పోయినా బుద్ధి మారలేదా అంటూ కేసీఆర్‌ను కోమటిరెడ్డి దుయ్యబట్టారు.

## లోక్ సభ పోరుకు సర్వం సిద్ధం..



డిల్లీ - వాస్తవ తెలంగాణ : దేశవ్యాప్తంగా తొలి విడత ఎన్నికల ప్రచారం ముగిసింది. 102 పార్లమెంట్ స్థానాల్లో మైకులు బందయ్యాయి. ఇక ఫస్ట్ ఫేజ్‌లో పోలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. 21 రాష్ట్రాల్లో 102 స్థానాలకు ఈనెల 19న పోలింగ్ నిర్వహించనున్నారు. తమిళనాడులో ఒకేసారి 39 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ముఖ్యంగా మావోయిస్టుల ప్రభావం ఎక్కువగా ఉన్న చత్తీస్ గఢ్? రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఎన్నికల సిబ్బందిని ప్రత్యేక హెలికాప్టర్ల ద్వారా తరలిస్తున్నారు. పలు సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతా బలగాలతో టైట్ సెక్యూరిటీ ఏర్పాటు చేశారు. అలాగే%ా%ఈవీఎంలతో పాటు ఇతర సామగ్రిని కూడా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఇక, తొలిదశ పోలింగ్ జరిగే రాష్ట్రాల్లో ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, బిహార్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, సిక్కిం, త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, జమ్ము కశ్మీర్ రాష్ట్రాలున్నాయి. ఇక మార్చి 16న ఇచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం దేశవ్యాప్తంగా 543 పార్లమెంటు స్థానాలకు.. ఏడు దశల్లో పోలింగ్ జరగనుంది. అందులోభాగంగా ఫస్ట్ ఫేజ్ పోలింగ్ శుక్రవారం జరగనుంది. బరిలో 8 మంది కేంద్ర మంత్రులు..తొలిదశ పోలింగ్‌లో మొత్తం ఎనిమిది మంది మంత్రులు, ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు, ఓ మాజీ గవర్నర్ పోటీలో ఉన్నారు. నాగ్‌పూర్ స్థానం నుంచి కేంద్ర మంత్రి నితిన్ గడ్కర్, అరుణాచల్ వెస్ట్ నుంచి కిరణ్ రిజిజు, డిబ్రూగఢ్ స్థానం నుంచి సర్బానంద సోనోవాల్, అర్జున్ మేఘవాల్, ఎల్.మురుగన్ ఉన్నారు. త్రిపురలో రెండు స్థానాలుండగా, వెస్ట్ త్రిపుర నుంచి మాజీ సీఎం బిప్లవ్ కుమార్ దేవ్ పోటీలో ఉన్నారు. తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్.. చెన్నై సౌత్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు.

## హై లైట్స్

### ఏపీలో నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ షురూ..!



అమరావతి -వాస్తవ తెలంగాణ : ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల సమరం రేపటి నుంచి ప్రారంభం కానున్నది. రాష్ట్రంలో అసెంబ్లీ తో పాటు పార్లమెంట్ స్థానాల్లో ఎన్నికల నిర్వహణకు గురువారం నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలు కానుంది. ఇప్పటికే ప్రచారంలో ముందున్న పార్టీలు, అభ్యర్థులు నేటి నుంచి నామినేషన్ల ఘట్టంలో పాల్గొననున్నారు. నాలుగో విడతలో ఏపీలోని 175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాలకు మే 13న ఎన్నికలు జరగనుండగా, జూన్ 4 ఫలితాలు వెల్లడికానున్నాయి. షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలతో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై 25వ తేదీన ముగియనుంది. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన, 29వ తేదీ వరకూ నామినేషన్ల ఉపసంహరణకు కేంద్ర ఎన్నికల సంఘం గడువు విధించింది. కాగా ఏపీలో ఇప్పటికే అధికార వైసీపీతో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. ఆ పార్టీలకు చెందిన అధినేతలు బస్సుయాత్రలు, బహిరంగ సభలు నిర్వహిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా గురువారం జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పార్టీ అభ్యర్థులకు బీ ఫారమ్‌లు అందజేశారు.

### ఏపీవాసులకు ఐఆర్‌సీటీసీ గుడ్ న్యూస్..

అమరావతి - వాస్తవ తెలంగాణ : సమ్మర్ సీజన్ వచ్చేసింది. ఇక రేపో మాపో స్కూళ్లకు కూడా సెలవులు వచ్చేస్తాయ్. ఈ సెలవుల్లో అలా అలా విహారయాత్రలకు వెళ్దామని చాలా మంది ప్లాన్ చేసుకుంటూ ఉంటారు. అయితే కొంతమంది సమయం లేక వెళ్లలేకపోతే.. మరికొంత మంది ఖర్చు భయంతో వెనుకడుగు వేస్తుంటారు. సగటు మధ్యతరగతి కుటుంబం మాత్రం జేబులో బరువు చూసుకుని ఇలాంటి విహారయాత్రల గురించి, తీర్థయాత్రల గురించి ఆలోచిస్తూ ఉంటుంది. అలాంటి వారికి ఇండియన్ రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది. షిర్డీ వెళ్లి ఆ సాయినాథుణ్ని దర్శించుకోవాలనుకునే వారి కోసం ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ప్యాకేజీ తీసుకువచ్చింది. విజయవాడ నుంచి షిరిడీకి వెళ్లాలనుకునే వారికోసం ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ప్యాకేజీ అందుబాటులోకి తెచ్చింది. సాయి సన్నిధి విజయవాడ పేరుతో ఈ షిర్డీ టూర్ ప్యాకేజీ అందిస్తున్నారు. నాలుగు రోజులపాటు ఈ యాత్ర జరుగుతుంది. ఈ ప్యాకేజీ ప్రకారం విజయవాడ నుంచి ప్రతి మంగళవారం రాత్రి 10.15 గంటలకు షిరిడీకి ట్రైన్ సర్వీస్ మొదలవుతుంది. తెలుగు రాష్ట్రాలలో ఖమ్మం, వరంగల్, సికింద్రాబాద్ వంటి రైల్వే స్టేషన్‌లలో ఈ ట్రైన్ ఆగనుంది. బుధవారం ఉదయం 06.15 గంటలకు ఈ ట్రైన్ నాగర్‌సోల్ చేరుకుంటుంది. అక్కడి నుంచి షిరిడీకి వెళ్లాల్సి ఉంటుంది.



అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి



## చలివేంద్రాలను ప్రారంభించిన
# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**కాప్రా, ఏప్రిల్ 17( వాస్తవ తెలంగాణ ):**రాధిక చౌరస్తా , ఈసీఐఎల్ క్రాస్ రోడ్ దగ్గర స్వర్గీయ వెంకయ్య –తులిశమ్మ ల్జ్ఞపకార్థం,వారి కుమారులు వీరాంజనేయులు, బ్రదర్స్ కుటుంబసభ్యయులు ఏర్పాటుచేసిన చలివేంద్రాల ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని నిత్యం పరిసర ప్రాంతాలనుంచి నుంచి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని,వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని, బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ చలివేంద్రాలలో ఏర్పాటు చేయాలని సూచించారు .ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ లో సీతా రాముల కళ్యాణం మహోత్సవం లో పాల్గొన్న
# కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకట్రావు




**రామంతపూర్, ఏప్రిల్ 17( వాస్తవ తెలంగాణ ):**లు సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. రామంతపూర్ ఇందిరా నగర్ లో శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో, రాజేంద్రనగర్ హనుమాన్ దేవాలయంలో, శారద నగర్ కమ్యూనిటీ హాలులో, శ్రీరామ కాలనీ అమ్మవారిశ్రీరామనవమి సందర్భంగా రామంతపూర్ లోని పలు ఆలయాల్లో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు దంపతు దేవాలయం దగ్గర, శ్రీనగర్ కాలనీలోని హనుమాన్ దేవాలయం దగ్గర, ప్రగతి నగర్ కమ్యూనిటీ హాల్ దగ్గర, నల్ల పోచమ్మ అసోసియేషన్ నెహ్రూ నగర్ వారు నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి సంకూరి కుమారస్వామి, దళిత మోర్చా అధ్యక్షుడు పడిగం నగేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వేముల తిరుపతయ్య, కందకట్ల దయానంద రెడ్డి, వంగాల సంతోష్ గుప్తా, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి సందర్బంగా పలు దేవాలయలో సీతారాముల కల్యాణమహోత్సవం లో పాల్గొన్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, ఏప్రిల్ 17( వాస్తవ తెలంగాణ ):**ఉప్పల్ డివిజన్ లోని కురుమ నగర్ ,న్యూ శాంతినగర్, గణేశ్ నగర్, శ్రీరామ కాలనీ, మరియు బీరప్ప గడ్డ రామచంద్రస్వామి దేవాలయం,కనిగిరి వెంకటేశ్వరా స్వామి దేవాలయం లో శ్రీరామ నవమి సందర్భంగా సీతా రాముల కల్యాణమహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ కార్పొరేటర్, రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సదర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి కి ఆలయ అర్చకులు ప్రత్యేక స్వాగతం పలికారు అనంతరం స్వామీవారికి రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ ల అధ్యక్షులు పాల్గొన్నారు

# రాము లోరి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న రేగళ్ల సతీష్ రెడ్డి



**కాప్రా, ఏప్రిల్ 17( వాస్తవ తెలంగాణ ):**శ్రీరామనవమి సందర్భంగా బుధవారం సాయిరాం నగర్ కాలనీ రామాలయంలో, పద్మ శాలి టౌన్షిప్ కాలనీలో, కాప్రా శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయాలలో, శ్రీరామ్ నగర్ కాలనీ లో సీత రాముల వారి కళ్యాణం లో తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ ప్రతినిధులు రేగళ్ల సతీష్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. పలు దేవాలయాల్లో ఆయా కాలనీలలో దేవుడి కళ్యాణం నిర్వహణ పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణం అనంతరం భోజనాలు స్వీకరించారు.



## శ్రీ సీతారామకల్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న
# నెమలి అనిల్ కుమార్





**మల్లాపూర్, ఏప్రిల్ 17( వాస్తవ తెలంగాణ ):**శ్రీ రామనవమి సందర్భంగా బుధవారం మల్లాపూర్ డివిజన్ లోని జనప్రియ టౌన్షిప్ శ్రీ గణపతి దేవాలయంలో , కె ఎల్.రెడ్డి నగర్ లోని శ్రీ ఆంజనేయ దేవస్థానంలో , గ్రీన్ హిల్స్ కాలనీ లోని శ్రీ గణేష్ సాయిబాబా దత్తాత్రేయ దేవస్థానంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీల ప్రతినిధులు నెమలి అనిల్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ, దేవస్థాన కమిటి సభ్యులు , కాంగ్రెస్ నాయకులు మరియు స్థానిక వాసులు పాల్గొన్నారు.

# విజయ గణపతి ఆలయంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం




**ఉప్పల్, ఏప్రిల్ 17( వాస్తవ తెలంగాణ ):**ఉప్పల్ రాఘవేంద్ర కాలనీ విజయ గణపతి ఆలయంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, బిజెపి నాయకులు కంచర్ల భరత్ రెడ్డి, గౌరిగి కృష్ణ, గోనె శ్రీకాంత్ ముదిరాజ్, శ్రీనివాస్ శర్మ, మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణ గౌడ్, యు బి చారి, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, సింగారం కార్తీక్, గోనే అంజయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతా రామ కళ్యాణం లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్, ఏప్రిల్ 17( వాస్తవ తెలంగాణ ):**శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బుధవారం ఉప్పల్ నియోజకవర్గంలో నిర్వహించిన పలు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల దర్శనం చేసుకొని, ఆ రామభద్రుని ఆశీస్సులు ఉప్పల్ ప్రజలపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. శ్రీరామచంద్రుని ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సర్వ దోషాలు తొలగిపోయి సకల శుభాలు జరగాలని పరమేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు.

## ఆ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి
## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





చిలుకానగర్, ఏప్రిల్ 17 న్యూస్ ):చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలలో బస్తీలలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సీతారాములవారి కళ్యాణ మహోత్సవాల్లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ , జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి గారు పాల్గొనడం జరిగింది. డివిజన్లోని ధర్మపురి కాలనీ, బ్యాంక్ కాలనీ ,రాఘవేందర్ నగర్ కాలనీ ,బీరప్ప గడ్డ, సీతారామ కాలనీలలో ఏర్పాటుచేసిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఆ సీతారామ స్వామి ఆశీస్సులు పొందడం జరిగింది. కార్యక్రమంలో పలు కాలనీల అధ్యక్ష కార్యదర్శులు మధుకర్ రెడ్డి ,మాణిక్ ప్రభు, వేణుగోపాల్, పర్వేసింగ్, మోహన్ రెడ్డి, సుక్కారెడ్డి, గూడు రమేష్, శ్రీనివాస్ రెడ్డి, రామానుజం, ముదిగొండ జగన్, మనోజ్, శ్రీనివాస్ ,రమేష్, మరియు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి ,కొక్కొండ జగన్, శ్యామ్, బాలు, మహేందర్, నిరంజన్, కిషోర్, రామ్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ కళ్యాణం లో పాల్గొన్న నేర్ధం భాస్కర్ గౌడ్




**ఉప్పల్ ఏప్రిల్ 17 (వాస్తవ తెలంగాణ ):**శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బుధవారం ఉప్పల్ బీరప్ప గడ్డలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో నేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి సేవా సంస్థ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల దర్శనం చేసుకొని, ఆ రామభద్రుని ఆశీస్సులు ఉప్పల్ ప్రజలపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. శ్రీరామచంద్రుని ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సర్వ దోషాలు తొలగిపోయి సకల శుభాలు జరగాలని నేర్ధం భాస్కర్ గౌడ్ ఆకాంక్షించారు.

## అలరించిన సీతా స్వయంవరం కూచిపూడి నృత్య రూపకం




ఉప్పల్, ఏప్రిల్ 17( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ మినీ శిల్పారామం లో శ్రీ రామ నవమి పండుగ పురస్కరించుకొని ప్రముఖ నాట్య గురువులు పద్మకల్యాణ్ ఆధ్వర్యం లో సంచలన స్కూల్ అఫ్ డాన్స్ శిష్యులు "సీత స్వయంవరం" కూచిపూడి నృత్య రూపకాన్ని ప్రదర్శించి మెప్పించారు. శ్రీరాముడి, సీత జననం, విశ్వామిత్రునితో అడవులకి వెళ్లి శ్రీ రాముడు తాటకి అనే రాక్షసి సంహారం, అహల్య శాపవిమోచనం, జనకమహారాజు సీత స్వయంవరం ప్రకటించడం, శివ బాణం విరచి సీతను వివాహం చేసుకోవడం ఘట్టాలను కళాకారులూ చక్కగా అభినయించారు. హిమబిందు మాడపాటి, వడ్డికాసుల నాయుడు , గుట్టల రాంకుమార్ తదితరులు ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## ఉదయగిరిలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా

### నాలుగవ రోజు ఉదయగిరి పట్టణము నందు బ్యాంకు మరియు పెట్రోల్ బంకుల నందు అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు

### అగ్నిమాపక శాఖ అధికారులు ఎం చంద్రమౌళి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన



ఉదయగిరి – వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి నాలుగవ రోజు బ్యాంకులు మరియు పెట్రోల్ బంక్ ల నందు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం సిబ్బందికి భద్రతను నిర్ధారించండి దేశ నిర్మాణానికి సహకరించండి అంటూ నాలుగవ రోజు వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 లేదా 112 కి సమాచారం అందించాలని అన్నారు అగ్ని ప్రమాదాలు గ్యాస్ లీక్ వల్ల గాని బాణాసంచా కాల్చినప్పుడు గాని రెగ్యులేటర్ లో ఏదైనా ఇబ్బంది కలిగినప్పుడు గాని ప్రమాదాలు జరుగుతాయని అన్నారు అగ్ని ప్రమాద నివారణ పద్ధతులు వాటి చర్యలు ఎలా అనే విషయంపై అవగాహన కల్పించడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్తిగా ఎండిన గడ్డిని మాత్రమే గడ్డివాములుగా వేయండి గడ్డివాములు నుండి నివాసములకు తప్పనిసరిగా 60 అడుగుల దూరం పాటించవలెను గుడిసెకు గుడిసెకు మధ్యన కనీస దూరం పాటించవలెను బహిరంగ మంటలను అనుమతించరాదు దీనివలన నిప్పురవ్వలు గాలిలో ఎగిరి అగ్ని ప్రమాదాలకు కారణమగును అందుబాటులో తగినంత నీటిని బిందెలతో గాని కడవలతో గాని నిలువ చేస్తూ కొనవలెను వంట పొయ్యి దగ్గరగా వంట చెరుకు నిలువ ఉంచరాదు వంట పొయ్యిని ఉపయోగించిన తర్వాత నుసి బొగ్గుని పూర్తిగా ఆర్పకుండా చెత్తకుప్పలలో పారవేయరాదు దీని వలన తిరిగి మంటలు ఏర్పడి అగ్ని ప్రమాదాలు జరుగుటకు అవకాశం కలదు పూరి గుడిసెలు ఇళ్లల్లో కిరోసిన్ దీపాలను తగినంత రక్షణతో ఉపయోగించాలి గడ్డివాములకు దగ్గరగా ఎటువంటి అద్దం ముక్కలను ఉంచరాదు పడవేయరాదు గుడిసెల్లో ఎలక్ట్రికల్ వైర్ల యొక్క జాయింట్లు ఉండరాదు మరియు ఒక ప్లగ్గుతో ఎక్కువ కనెక్షన్లు ఇవ్వరాదు ఎలక్ట్రికల్ విడి వైర్లను సాకెట్ లో పెట్టరాదు కచ్చితంగా ప్లగ్గులను ఉపయోగించవలెను విద్యుత్ తీగల కు దగ్గరలో కింద గడ్డివాములను వేయరాదు ఈ విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలోఎల్ ఎఫ్ ఎర్రయ్య అశోక్ మరియుఅగ్నిమాపక సిబ్బంది మాజీ మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# తీరని దాహంతో వానరం..

## భానుడు ప్రతాపంతో అల్లాడిపోతున్న మూగజీవం...



మర్రిపాడు.(ప్రభాకర్ మేకల // వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): ఆకలితో అలమటిస్తూ తమ కడుపు ఎవరు నింపుతారేమోనని ఎదురుచూస్తున్నాయి వానరాలు ఎండలు తీవ్ర రూపందాల్చడంతో మూగజీవులకు అటవీప్రాంతంలోఆహారంలభించక ఇబ్బందులుఎదుర్కొంటున్నాయి. తాగడానికి నీరు లేక, పండ్లుఫలాలు లేక మూగజీవులు జాతీయ రహదారి వెంట దీనస్థితిలో దాహార్తిని తీర్చుమని అడుగుతున్నాయి భానుడు ప్రతాపంతో మానవులతో పాటు, మూగ జీవాలు అల్లాడిపోతున్నాయి గుప్పెడు నీటి కోసం పరితపిస్తున్నాయి బుధవారం మర్రిపాడు మండలం బద్వేల్ వైపుగా వెళ్లే ఘాట్ రోడ్డులో జాతీయరహదారి ప్రక్కన ఒక వానరం తన దప్పిక తీర్చుకునేందుకు అక్కడ పడి ఉన్న వాటర్ బాటిల్ లో నీళ్ల కోసం నానా తంటాలు పడి దప్పిక తీర్చుకుంది అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న సందర్భంగా మూగజీవులను కనికరించి జాతీయ రహదారి పై గంగుంట లింక్ రోడ్డు నుండి మర్రిపాడు ఘాట్ రోడ్డు కొండ దిగే వరకు అక్కడక్కడా రహదారి ప్రక్కన నీటి తొట్టెలలో నీటిని నింపి వాటి దాహార్తిని తీర్చేందుకు కరుణ హృదయం కలిగిన ఎవరైనా కృషి చేయాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

## ఎన్నికల నామినేషన్ స్వీకరణకు ఏర్పాట్లు సిద్ధం అర్ ఓ



ఉదయగిరి – వాస్తవ తెలంగాణ ప్రతినిధి: మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశామని ఆర్వో రాజా రమేష్ ప్రేమ్ కుమార్ తెలిపారు బుధవారం ఉదయగిరి తాసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 18వ తేదీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి అదే రోజున ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్ స్వీకరణ చేపడతామన్నారు 26వ తేదీన నామినేషన్ల పరిశీలన 29 నామినేషన్ల ఉపసంహరణ జరుగుతుందన్నారు

## ఉదయగిరిలో వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం



ఉదయగిరి – వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరిలో బుధవారం శ్రీరామనవమి పర్వదినాన సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది పట్నంలోని ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన కళ్యాణోత్సవానికి స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు భక్తులు స్వామి వారికి కాయా కర్పూరం సమర్పించారు అనంతరం ఆలయం వద్ద అర్చకులు భక్తులకు వడపప్పు పానకం పంపిణీ చేశారు అనంతరం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు

# మీలో ఒక్కడు...



మీ సేవకై ఉదయగిరి లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మామయ్య మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించండి... మామయ్య కి మీకు సేవ చేసుకునే భాగ్యం కల్పించండి...

ఉదయగిరి – వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి కోడలు మేకపాటి నిహారిక రెడ్డి బుధవారం సినిమా హాల్ సెంటర్ నందు ఇంటింట ప్రచారం నిర్వహించారు ఉదయగిరి సినిమా హాల్ సెంటర్ లో మేకపాటి రాజ గోపాల్ రెడ్డి గెలుపు కొరకు గడప గడపకు వెళ్లి ఆప్యాయమ్ గా ప్రతి ఒక్కరిని పలకరిస్తూ మా మామయ్య మేకపాటి రాజ గోపాల్ రెడ్డి ని ఎమ్మెల్యే గా.. విజయసాయి రెడ్డి ని ఎంపీ గా రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరిన మేకపాటి రాజ గోపాల్ రెడ్డి కోడలు మేకపాటి నిహారిక రెడ్డి ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మోడీ రామాంజనేయులు మండల కన్వీనర్ పెంట ఓబుల్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీరాముని ఆశీస్సులు పొందిన

# వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల




నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో శ్రీరామనవమి వేడుకలను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ముందుగా 37వ డివిజన్లోని వేమలశెట్టి బావిసత్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శ్రీరామనవమి ఉత్సవాల వేడుకలలో స్థానిక కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి శ్రీసీతారాముల వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆ దేవదేవుని ఆశీస్సులు పొందారు. అనంతరం 20 డివిజన్లోని బీవీ నగర్ ప్రాంతంలో పెద్దబావి సెంటర్ రామాలయంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాములవారికి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 20 డివిజన్ వైసిపి నాయకురాలు పోతురాజు రమాదేవి ఆధ్వర్యంలో, 20 డివిజన్ ఇంచార్జ్ రావు శ్రీనివాసరావు (ఆర్ఎస్ఆర్) పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరం మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మల్లెం సుధీర్ కుమార్ రెడ్డి, ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి, నియోజకవర్గం పరిశీలకులు మాల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి లంక శివారెడ్డి, జెసిఎస్ మొయిల్లా సురేష్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, ముడియాల రామిరెడ్డి, కొండేటి శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు : ఎమ్మెల్యే మేకపాటి





చేజర్ల (వాస్తవ తెలంగాణ ప్రతినిధి)రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమాభివృద్ధికి ఆకర్షితులై గ్రామీణ ప్రాంతాల నుండి భారీగా పలు పార్టీలనాయకులు వైఎస్సార్సీపీలో చేరుతున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. బుధవారంచేజర్లమండలంబోడిపాడు గ్రామంలో పెరుమాళ్లపాడు, గొల్లపల్లి గ్రామాలకు చెందిన 30 కుటుంబాలకు చెందిన వారు వైఎస్సార్సీపీలో చేరారు. దీంతో ఎమ్మెల్యే మేకపాటి వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్సీపీ ప్రభుత్వమేనని, ఇలాంటి సంక్షేమ పాలన కొనసాగేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎసార్సీపీ ప్రభుత్వం మళ్లీ వచ్చేలా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేద్దామని అన్నారు. ఆయన వెంట యం పి పి తూమాటి విజయభాస్కరరెడ్డి ఉన్నారు. మండల నాయకులు కార్యకర్తలు పలుకొన్నారు.

# టిడిపి తోనే అభివృద్ధి టిడిపి అభ్యర్థులను గెలిపించండి ఆనం రామనారాయణ రెడ్డి





ఏఎస్పేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ) రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీ తరఫున పోటీ చేస్తున్న పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని తనను గెలిపించాలని మాజీ మంత్రి వెంకటగిరి ఎమ్మెల్యే ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు టిడిపి తోనే అభివృద్ధి సాధ్యమని ఆయన తెలిపారు బుధవారం ఏఎస్ పేట మండలంలోని రాజవోలు తాతిరెడ్డిపల్లి గ్రామాల్లో ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఆనం రామనారాయణ రెడ్డికి మన స్వాగతం పలికారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆత్మకూరుటిడిపి నాయకులు టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ టిడిపి పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిఅన్ని ప్రాంతాల్లోని గ్రామాలకు మినరల్ వాటర్ ప్లాంట్ల ను ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని విధాల మంచి కోరే వ్యక్తి మంచి చేసే వ్యక్తి అని తెలిపారు తాను ఆత్మకూరు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు రాబోయే ఎన్నికల్లో టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు తనను గెలిపించుకుంటే ఒక సేవకుడిగా పని చేస్తానని చేస్తానని మరొక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు సూపర్ సిక్స్ లో భాగంగా ప్రతి రైతుకి ఏటా 20 వేల రూపాయలు రైతు భరోసా ద్వారా కల్పించడం జరుగుతుందని తెలిపారు దీపం ద్వారా ఉచితంగా మూడు సిలిండర్లు కల్పిస్తామని తెలిపారు అలాగే ఆడబిడ్డ నిధి ద్వారా 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకి నెలకు 1500 రూపాయల చొప్పున అందజేయడం జరుగుతుందని తెలిపారు మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత బస్సు సౌకర్యం టిడిపి ప్రభుత్వం కల్పిస్తుందని పేర్కొన్నారు అయితే వైసీపీ ప్రభుత్వం అమ్మబడి ద్వారా 15000 ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే కేవలం కుటుంబంలో చదువుకునే ఒక్కరికి మాత్రమే 13 వేల రూపాయలు మాత్రమే ఇచ్చిమోసగించారని తెలిపారు అలాగే రైతు భరోసా లోను ప్రజలను మోసం చేసిందని పేర్కొన్నారు టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు ఒక్క అవకాశం కల్పించాలని సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎస్ పేట మండల టిడిపి నాయకులు నంది వివేకానందారెడ్డి కాటంరెడ్డి నరసింహారెడ్డిరాజవోలు సర్పంచ్ జి నరసయ్య పులిమి సుధాకర్ రెడ్డి పైడి శ్రీనివాసులు దేవరాల హజరత్ అయ్యా పద్మయ్య పొనుగోడు టిడిపి నాయకుడు సురేష్ నాయుడు పల్లి బీసీ నాయకుడు పెంచల రత్నం ఆయా గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మెట్ట నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తాం : మాజీ ఎంపీ మేకపాటి.

## ఆనం విమర్శలకు త్వరలోనే సమాధానం చెబుతాం..

## అల్లంపాడులో రచ్చబండ కార్యక్రమం



మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తండ్రికి మించి సంక్షేమ పాలన అందించారని, మేకపాటి కుటుంబానికి వైఎస్సార్సీపీలో అత్యధిక ప్రాధ్యానత ఉందని, మెట్ట నియోజకవర్గాలను తప్పక అభివృద్ధి చేస్తామని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. మర్రిపాడు మండలం చిన్న అల్లంపాడు, పెద్ద అల్లంపాడు గ్రామాలలో ప్రజలతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పార్టీ నుండి వెళ్లిపోయిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నిలబడ్డారని, ఆయన ఎంపీ అభ్యర్థిగా రావడంతో ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ అభ్యర్థిగా నిలుచున్నారని అన్నారు.జిల్లాలో ఎన్నడూ లేని విధంగా పార్టీ నాయకులను ప్రలోభాలకు గురిచేస్తూ ప్యాకేజీలు అందచేస్తూ వారి పార్టీలో చేర్చుకుంటున్నారని, దీని వల్ల వైఎస్సార్సీపీ మేలే చేకూరిందని అన్నారు. ఏ నాయకుడు గ్రామం నుంచి వెళ్లిపోయారో ఆ ఊరి నుంచి మిగిలిన నాయకులందరూ కలిసి వైఎస్సార్సీపీలో విక్రమ్ రెడ్డి వెంట నడిచేందుకు సిద్ధమయ్యారని అన్నారు.

ప్యాకేజీ ప్రలోభాలకు ఎవరూ లొంగవద్దని, సంక్షేమ ప్రభుత్వం కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అందించి ప్రజలకు అందించారని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తండ్రికి మించిన తనయుడిగా ముఖ్యమంత్రిగా సంక్షేమ పాలన సాగించారని, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు.ఐదేళ్లలో ప్రతి గ్రామం అభివృద్ధిలోకి వచ్చిందని అన్నారు. ప్రతిపక్ష అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి అనేక అర్ధరహిత విమర్శలు చేస్తున్నారని, విమర్శలకు త్వరలోనే సమాదానాలు చెబుతారని అన్నారు. ఏఎస్ పేట జరిగిన కార్యక్రమంలో ఆనం రామనారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలపై సవాల్ చేస్తున్నామని, మీరు చేసిన విమర్శలు నిజమని నిరూపించాలని అన్నారు.వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపీ అభ్యర్థిగా వచ్చిన తరువాతే ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం రామనారాయణరెడ్డి తిరుగుతున్నారని అన్నారు. అంతకు ముందు ఆత్మకూరు కాకుండా వెంకటగిరికి వెళ్లిపోయిన ఆనం మళ్లీ వేమిరెడ్డి అందచేసిన ప్యాకేజీలతో రాజకీయాలు చేస్తున్నారని, ఆయనకు త్వరలోనే సరైన సమాధానం చెబుతామని అన్నారు. ఇలాంటి వారికి ప్రజలు ఎవరూ నమ్మరని, సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలంతా మళ్లీ గెలిపించుకోవాలని కోరారు.

# జనసేన అభ్యర్థులకు బీ ఫాంలు

1



పదునుపెడుతున్నారు. ఈ క్రమంలోనే.. పవన్ కల్యాణ్ బుధవారం జనసేన అభ్యర్థులకు బీఫామ్‌లు అందించారు. మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయంలో 21 అసెంబ్లీ, ఇద్దరు ఎంపీ అభ్యర్థులకు బీఫామ్‌లు అందజేశారు.తొలి బీఫామ్‌ను పవన్ కల్యాణ్ నాదెండ్ల మనోహర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జనసేన అభ్యర్థులతో ప్రమాణం చేయించారు. అవినీతి పాలన అంతం కోసమే కూటమి ఏర్పాటు చేశామని.. ప్రజలకు జవాబుదారీగా ఉంటామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. శ్రీరామనవమి రోజున అభ్యర్థులకు బీఫామ్‌లు ఇవ్వడం సంతోషకరమన్నారు. రాష్ట్రాన్ని రామరాజ్యం వైపు తీసుకెళతామని పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# చంద్రబాబు నాయుడు పర్యటనను ఆలూరు లో జయప్రదం చేయండి.- టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్.



ఆలూరు ఏప్రిల్ 17 వాస్తవ తెలంగాణ న్యూస్:-ఆలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఆలూరు నియోజకవర్గం పార్టీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మీనాక్షి నాయుడు, జాతీయ నాయకులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యద
ర్శి వైకుంఠం శివప్రసాద్, జ్యోతి ,జిల్లా నాయకులు ప్రభాకర్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్, కృష్ణమ నాయుడు,బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, ఎంపీ సంజీవ్ కుమార్, తదితరులు 19వ తారీకు శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలూరు పర్యటనకు వస్తున్న సందర్భంగా జిల్లా నాయకత్వం ఆలూరు చేరుకొని ఆయన పర్యటనలు కావలసిన ఏర్పాట్లకు సూచనలు సలహాలు చేశారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకుడు కార్యకర్త అభిమాని అందరూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులె కావున ప్రతి ఒక్కరూ తమ గెలుపు కోసం ఏ విధంగా కృషి చేస్తారో అదే విధంగా కసితో కృషిచేసి సార్వత్రిక ఎన్నికలలో ఆలూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ ను మరియు పార్లమెంట్ అభ్యర్థి పంచలింగాల నాగరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబునాయుడు కి మొట్టమొదటి కానుక అందించాల్సిందిగా ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్త అభిమానిని వారు కోరారు. అదేవిధంగా మరికొందరు నాయకులు మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా ఆలూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ ఓటమిపాలవుతుంది అందుకు కారణం మనలో మనకు సమన్వయం లేకపోవడం అని అన్నారు. మనకున్న వైశాల్యాలను పక్కనపెట్టి పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి ఈసారి ఆలూరు నియోజకవర్గం లో 30 వేల ఓట్లమెజార్టీతో ఆలూరు గడ్డపై తెలుగుదేశం జెండా ఎగురవేద్దామని వారన్నప్పుడు అక్కడున్న నాయకులు కార్యకర్తలు అభిమానులు జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేస్తూ కేరింతలు కొట్టారు. కావున తెలుగుదేశం పార్టీ కార్యకర్త నాయకుడు అభిమాని శుక్రవారం చంద్రబాబు నాయుడు పర్యటనలు జయప్రదం చేయుటకు సాయి శక్తులకు కృషి చేయాలని ఆ పర్యటనలు విజయవంతం చేసి ఆలూరులో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుంది అనేదానికి నిదర్శనంగా మనమంతా కలిసికట్టుగా జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలు విజయవంతం చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు, దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు, దేవరకొండ మండల కన్వీనర్ విజయ్, ఆలూరు మండల కన్వీనర్ అశోక్ యాదవ్, కటారి కొండ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, రామ్నాథ్ యాదవ్, రామకృష్ణ, ఎర్రి స్వామి, రామాంజనేయులు, జలంధర్, మాణిక్ రెడ్డి, హనుమప్ప, నరసప్ప, నారాయణ, సూరి, వన్నూరు వలి, లింగప్ప, మల్లి, రమేష్, కిట్టు, గోవిందు, మరియు అనేక మంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన వైసిపి నాయకులు



**- మేరిగ మురళిని భారీ మెజార్టీతో గెలిపించాలి**

**-మూడోసారి ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థే గెలవాలి**

**-పార్టీ ద్రోహులకు గుణపాఠం చెప్పాలి**

**-మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

వాస్తవ తెలంగాణ (గూడూరు )రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని గూడూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు బుదవారం తిరుపతి లోని మంత్రి క్యాంపు కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మేరిగ మురళీధర్ భారీ మెజార్టీతో గెలిచేందుకు వైసిపి నాయకులంతా కృషి చేసి పార్టీ ద్రోహులకు గుణపాఠం కలిగేలా ఎన్నికల్లో పనిచేయాలని సూచించినట్టు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి జరిగిన రెండు ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా వైసీపీ అభ్యర్థులు పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. తిరిగి మూడోసారి కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజారిటీతో విజయం సాధించి పార్టీ మారిన ద్రోహులకు చెంప పట్టు లా ఉండాలని ఎప్పటికీ గూడూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దే అనేలా కృషి చేయాలని మంత్రి పెద్దిరెడ్డి చెప్పినట్టు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో గూడూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఎం ఆర్ సి రెడ్డి,,జగనన్న సేవా సమితి అధ్యక్షులు ఊటుకూరు మహేంద్ర రెడ్డి, గూడూరు నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు, నియోజకవర్గ ఎన్నికల మేనేజ్మెంట్ కన్వీనర్ చేవూరు విజయ మోహన్ రెడ్డి, కోడూరు మీరా రెడ్డి, బత్తల రాజేష్, గోపాల్ తదితరులు ఉన్నారు.

# శ్రీరాముని ఆశీస్సులు పొందిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల



నెల్లూరు - వాస్తవ తెలంగాణ: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో శ్రీరామనవమి వేడుకలను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ముందుగా 37వ డివిజన్లోని వేమలశెట్టి బావిసత్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శ్రీరామనవమి ఉత్సవాల వేడుకలలో స్థానిక కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి శ్రీసీతారాముల వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆ దేవదేవుని ఆశీస్సులు పొందారు. అనంతరం 20 డివిజన్లోని బీవీ నగర్ ప్రాంతంలో పెద్దబావి సెంటర్ రామాలయంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాములవారికి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 20 డివిజన్ ఇంచార్జ్ రావు శ్రీనివాసరావు(ఆర్ఎస్ఆర్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరం మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మల్లెం సుధీర్ కుమార్ రెడ్డి, ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి, నియోజకవర్గం పరిశీలకులు మాల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి లంక శివారెడ్డి, జెసిఎస్ మొయిల్లా సురేష్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, ముడియాల రామిరెడ్డి, కొండేటి శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతా రామాంజనేయ క్షేత్రం లో ఘనంగా శ్రీ రామనవమి వేడుకలు



గూడూరు- వాస్తవ తెలంగాణ : .తిరుపతి జిల్లా గూడూరు పట్టణం తిలక్ నగర్ లోని శ్రీ సీతా రామాంజనేయ క్షేత్రం లో బుధవారం శ్రీరామనవమిని పురస్కరించుకొని ఘనంగా వేడుకలను నిర్వహించారు. స్వామి వార్లకు ఆభరణములతో ప్రత్యేక
అలంకరణలు చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు.ఉభయ దాతలుగా బుద్ధ నాదేళ్ల గురుప్రసాద్, కిరణ్మయి దంపతులు వ్యవహారించారు.ఉభయ దాతలు స్వామి వార్లకు వస్త్రాలు,ఆభరణములు బహుకరించి తీర్ధ ప్రసాదములు అందజేశారు.ఈ పూజా కార్యక్రమాలలో నిర్వాహకులు ఉడతా శరత్ యాదవ్, ముంగర శ్రీధర్ నాయుడు, పద్మాకృషయ్య, శశి యాదవ్,సుబ్బయ్య యాదవ్, విజయ మహేష్,రమేష్ యాదవ్, , హర్ష, బీవీ, పూజారి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షినిఆశీర్వదించి ఆదరించండి నియోజకవర్గాన్నిఅభివృద్ధి చేసి చూపిస్తా.



ఆలూరు ఏప్రిల్ 17 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు నియోజకవర్గం మరియు పార్లమెంట్ సభ్యులు బివై రామయ్య కు బుసినే విరుపాక్షి కి జె సి ఎస్ కన్వీనర్ తెర్నికల్ సురేందర్ రెడ్డికి, కురువ సంఘం నాయకురాలు శశికళ కి ఘన స్వాగతం పలికిన దేవనకొండ మండలంవైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు దేవనకొండ మండల కేంద్రంలో ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి అంగరంగ వైభవంగా జనం నీరాజనం పడుతుంటే ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి దేవనకొండ మండలకేంద్రం లో టిడిపి పార్టీ నుండి జగనన్న నవరత్నాలు ఆకర్షితులై 50 కుటుంబాలు వైయస్సార్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బుసినే విరుపాక్షి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో గ్రామ సీమల రూపు రేఖలు మార్చిన ఘన చరిత్ర తమ ప్రభుత్వ సొంతమన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థను రూపొందించి వివిధ రకాల ప్రభుత్వ సేవలను ఇంటి వద్దకే తీసుకువచ్చామన్న ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బుసినే విరుపాక్షి, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా చెప్పని పనులను కూడా చేసి చూపించామన్న విరుపాక్షి గ్రామాలలో పలురకాల భూ సమస్యలు పరిష్కరించి, అర్హత గల వారికి ఆయా భూములపై సర్వ హక్కులు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, విరుపాక్షి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి, మీ ఇంటి బిడ్డగా భావించి నాకు మీ ఆశీస్సులు అందించాలని కోరిన ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బుసినే విరుపాక్షి మరియు బివై రామయ్య పార్లమెంట్ సభ్యులుగా గెలిపించాలని విన్నవించుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ అరెస్టుతో బీజేపీ పతనం ప్రారంభం




## బీజేపీకి 150 సీట్లకు మించి రావు
## గూడూరును మహానగరంలా తీర్చిదిద్దుతాం

గూడూరు(వాస్తవ తెలంగాణ): ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టుతో బీజేపీ పతనం ప్రారంభమైందని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో బీజేపీకి 150 సీట్లు రావడం కూడా గగనమేనని మాజీ ఎంపీ, తిరుపతి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చింతామోహన్ అన్నారు. బుధవారం గూడూరులోని హాస్పిటల్ రోడ్డులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గూడూరు పట్టణాన్ని వైజాగ్, చెన్నైలకు ధీటుగా మహానగరంగా తీర్చిదిద్దుతామన్నారు. బీజేపీ తన గొయ్యిని తానే తవ్వుకున్నట్లయిందన్నారు. బీజేపీయేతర పార్టీలన్నింటినీ లక్ష్యంగా చేసుకుని ప్రధాని మోదీ కేసులు బనాయించడం, జైళ్లలో నిర్భందించడం వంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీతి నిజాయితీకి మారుపేరైన కేజ్రీవాల్ ను సైతం అడ్డుగా ఉ న్నాడని ఎన్నికల ముందు నిర్భంధించడం దారుణమన్నారు. ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికలలో బీజేపీకి తగిన గుణపాఠం చెబుతారన్నారు. బీజేపీకి దేశ వ్యాప్తంగా 150 ఎంపీ సీట్లు రావడం కూడా గగనమేనన్నారు. ఇండియా కూటమి విజయం ఖాయమన్నారు. రెండేళ్లలో మధ్యంతర ఎన్నికలు వచ్చే అవకాశం కూడా ఉందని జోస్యం చెప్పారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశంలోని ప్రతి పేద మహిళ ఖాతాలో లక్ష రూపాయలు జమ చేస్తారన్నారు. అలాగే రైతులకు రుణమాఫీ చేస్తారన్నారు. డిగ్రీ చదివే విద్యార్థులకు ఏడాదికి రూ. 30 వేలు, పీజీ చదివే విద్యార్థులకు రూ. 40 వేలు అందిససతామన్నారు. దుగరాజపట్నం పోర్టును నిర్మిస్తామని, మన్నవరం బెల్ ఫ్యాక్టరీని సాధిస్తామన్నారు. పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తామన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీని ఆదుకుని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి వేమయ్య, చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం





పీర్జాదిగూడ – వాస్తవ తెలంగాణ : శ్రీరామ నవమి సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలిని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం లో మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి,డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని స్వాముల వారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి స్వామివారి ఆశీర్వాదాలు స్వీకరించారు.అనంతరం భారతీ సీమెంట్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం వితరణ కార్యక్రమం పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :శ్రీరామనవమి సందర్భంగా ఆనంద్ బాగ్ వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్ సతీష్ కుమార్ సంతోష్ రాందాస్ జీడి సంపత్ గౌడ్ కన్నా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా సీతారాముల కల్యాణం



ఎల్బీనగర్ ఏప్రిల్ 17 వాస్తవ తెలంగాణ న్యూస్:శ్రీరామ నవమి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం దేవాలయ చైర్మన్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణ మహోత్సవానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి సురభి, ప్రధాన కార్యదర్శి జక్కిడి శివ చరణ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. సీతారాముల కల్యాణం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, భక్తులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి



ఆర్మూర్ ఏప్రిల్ 17 వాస్తవ తెలంగాణ న్యూస్ :శ్రీ రామనవమి సందర్బంగా ఆర్మూర్ సిద్దులగుట్టలో శ్రీరాముని ఆలయ ప్రాంగణంలో సీతరాములా కల్యాణ మహోత్సవంలో పాల్గొని పట్టు వస్త్రలు మరియు తలంబ్రాలను ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజి నిజామాబాద్ గ్రంథాలయ చైర్మెన్ మర చంద్రమోహన్, మాజి నిజాంసాగర్ కెనాల్ చైర్మన్ యల్లా సాయిరెడ్డి ,ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ , మున్సిపల్ మాజీ చైర్మన్లు సంజయ్ సింగ్ బబ్లు, పండిత్ పవన్ మరియు ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, వివిధ మండలాల అద్యక్షులు, ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్లు, ఎంపిటిసి లు,మాజి సర్పంచ్ లు,సొసైటీ ఛైర్మన్లు,డైరెక్టర్లు, మాజి సొసైటీ ఛైర్మెన్ లు,డైరెక్టర్లు,వివిధ మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతేకాకుండా కోటర్మూర్ హనుమాన్ ఆలయం, మామిడిపల్లి హనుమాన్ ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలో పాల్గొన్నారు.ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,హిందూ బంధువులకు శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సందర్భంలో ఆ శ్రీరాముడు పుట్టినరోజు అయిన శ్రీరామ నవమి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటూ గ్రామ గ్రామాన, వాడవాడల రామనామ స్మరణ చేస్తూ ప్రజలందరూ ఆనందంగా గడపాలని, ధర్మ స్వరూపుడైన ఆ రామయ్య చల్లని చూపులు మన అందరిపై ప్రసరించాలని... మళ్లీ ఆ రామరాజ్యం రావాలని కోరుకుంటూ, నాకు శ్రీరామునికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు అందించే భాగ్యం కలిగించిన సిద్దులగుట్ట ఆలయ కమిటీ వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని తెలిపారు.

# కన్నులపండగగా శ్రీరాముని కళ్యాణం మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులు



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :మల్కాజ్గిరి నియోజకవర్గ పరిధిలో ప్రసిద్ద దేవాలయాలలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు శ్రీ సీతారామ కళ్యాణం మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఇంతటి రమణీయంగా శ్రీ రాముని కళ్యాణం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు భక్తులు ప్రతిఒక్కరూ భక్తి మార్గంలో నడవడం వలన మనసుకు ప్రశాంతత లభిస్తుందని, ఇలా అందరూ కలిసిమెలిసి పండగను ప్రతీ ఏటా ఇలానే ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కార్పొరేటర్లు శాంతి శ్రీనివాసరెడ్డి , సబిత అనిల్ కిషోర్ , మీనా ఉపేందర్ రెడ్డి , జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, జీకే శ్రీదేవి హనుమంతరావు, పార్టీ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న,డోలి రమేష్, ఢిల్లీ,పరమేష్, లడ్డన్న, జీకే హనుమంతరావు, మధుసూదన్ రెడ్డి, అమినుద్దీన్, భాగ్యానందరావు, బాలకృష్ణ, సంతోష్ నాయుడు, సైలేందర్, గోలికార్, దినేష్, సత్తయ్య, చంద్రమౌళి, మారుతి ప్రసాద్, మురళి నాయుడు, సందీప్, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్, విక్రమ్ గౌడ్, పేపర్ శ్రీను, అరుణ్, చందు, ఆదినారాయణ, సూర్య కుమారి, ఉషాశ్రీ, గాయత్రి, విజయ కుమారి,రాణి, పిట్టల శ్రీను, ఇబ్రహీం, వెంకటేష్ జంగా రాజు, బాబు, వెంకన్న, మహేందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, పరంధామా, శ్రీనివాస్, సురేష్, నరేష్ నాయకులు కార్యకర్తలు నాయకులు కార్యకర్తకు, భక్తులు అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## స్వామి వారికి బంగారు ఆభరణాలు తీసుకెళ్లిన జగ్గారెడ్డి దంపతులు

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి లోని రామ్ నగర్ రామాలయంలో ఈరోజు శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టిసిసిపి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి రాంనగర్ లోని తన నివాసం నుండి శ్రీరాముడికి అలంకరించేందుకు బంగారు ఆభరణాలను తన సతీమణి కార్పొరేషన్ చైర్మన్ పర్సన్ నిర్మల జగ్గరెడ్డి తో కలిసి తీసుకెళ్లారు. అనంతరం బంగారు ఆభరణాలు సమర్పించి సీతారాముల కళ్యాణం లో పాల్గొన్నారు

## సంగారెడ్డి పట్టణంలో అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన సీఐ.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రి ముందు అయ్యప్ప ఆపద్బాంధవ మహిళా విభాగం ఆశ్రమంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని పట్టణ సీఐ భాస్కర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా అయ్యప్ప స్వామి భక్తులు అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మహిళా విభాగం అధ్యక్షురాలు వనజ మాట్లాడుతూ రెండు నెలలపాటు ఈ అంబలి కేంద్రాన్ని కొనసాగిస్తామన్నారు. ఎండకాలం ఈ అంబలిని ఆసుపత్రి ముందు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆయా ఆయా ఊర్లలో నుండి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినటువంటి పేషెంట్లు గానీ వారి బంధువులు గాని వస్తుంటారు కాబట్టి ఈ ఎండ పాటు కు ఈ అంబలిని తాగినట్లయితే చల్లదనంగా ఉంటుందని ఆమె తెలిపారు.



## వైకుంటపురంలో ప్రారంభమైన శ్రీరామనవమి వేడుకలు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వైకుంటపురం దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి సీతారాముల విగ్రహాలకు దేవాలయ ప్రధాన అర్చకులు వృధాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను చేశారు. అనంతరం ఎదురుకోలు ఉత్సవాన్ని వైభవంగా జరిపించారు రాత్రి 7 గంటలకు సీతారాముల కల్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు. రాముని యొక్క విశిష్టత ప్రతివారికి తెలియాలని అలాంటప్పుడు ప్రతివారు కళ్యాణోత్సవంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేయగలరని కోరుతున్నారు.

## సంగారెడ్డి పట్టణంలో దగ్ధమైన హెూండా యాక్టివా.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలో ఎండవేడికి బైక్ దగ్గర అయినట్లు స్థానికులు తెలిపారు. వివరాలు ప్రకారం పట్టణానికి చెందిన వ్యక్తి తన హెూండా యాక్టివాను సంగారెడ్డి పట్టణంలోని శుక్రవారం మార్కెట్ రోడ్డు వద్ద నిలిపాడు. కొద్దిసేపటికి బండి నుంచి అకస్మాత్తుగా మంటలు చెల్లరేగాయి క్షణాల్లోనే బైకు పూర్తిగా దగ్ధమైంది. పాత బైక్ పై అవడం పెట్రోల్ లీక్ అవ్వడంతో ఎండవేడికి మెంటల్ చెలరేగి బైక్ దద్దమైన ఉంటుందని స్థానికులు తెలిపారు.



## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి లోని ఆదివారం మార్కెట్ లోని ఉభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ నిర్వాణకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రతి ఒక్క పూజా కార్యక్రమాలు చేశారు. చింతా ప్రభాకర్ మాట్లాడుతూ శ్రీరామన నవమి పర్వదినాన్ని పురస్క రించుకొని సంగారెడ్డి జిల్లా ప్రజలకు సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫ్రీగా ఉన్నావని పండుగ ప్రజలు జీవితాల్లో ఆయురారోగ్యాలు సుఖసంతోషాలను సమృద్ధిని తీసుకురావాలని ఆక్షరించారు. ఆదర్శ వ్యక్తిత్వం మర్యాద పురుషోత్తముడైన శ్రీ రాముని జీవితం అందరికీ ఆదర్శం అని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైన వెనుకడుగు వేయకుండా ధర్మాన్ని నిక్కచ్చితంగ పాటించడం శ్రీరామచంద్రుడి జీవితం నుంచి మనకు లభించే ముఖ్యమైన పాఠమని ఆయన తెలిపారు. ఇట్టి పూజా కార్యక్రమాలలో దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



## వైకుంటపురంలో ప్రారంభమైన శ్రీరామనవమి వేడుకలు

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వైకుంటపురం దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి సీతారాముల విగ్రహాలకు దేవాలయ ప్రధాన అర్చకులు వృధాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను చేశారు. అనంతరం ఎదురుకోలు ఉత్సవాన్ని వైభవంగా జరిపించారు రాత్రి 7 గంటలకు సీతారాముల కల్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు. రాముని యొక్క విశిష్టత ప్రతివారికి తెలియాలని అలాంటప్పుడు ప్రతివారు కళ్యాణోత్సవంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేయగలరని కోరుతున్నారు.

## గుమ్మడిదల లో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ



గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్:గుమ్మడిదల మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన అతి పురాతన శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి వారి దేవస్థానంలో స్వామి వారి కల్యాణ మహెూత్సవాన్ని ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ పురవీధులో శేష వాహన సేవలో స్వామివారిని ఊరేగించి ఎదురుకోళ్లు నిర్వహించారు. అనంతరం రామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో వంశపారంపర్య ధర్మకర్తల మంత్రోచారణల మధ్య గ్రామ ప్రజల సమక్షంలో సీతారాముల కళ్యాణ మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని వారి వారి మొక్కులను చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవాలయ కమిటీ అధ్యక్షులు సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం మహెూత్సవం



బిజెపి జిల్లా అధ్యక్షురాలు గృహమునందు శ్రీరామ నామమి వేడుకలు

రామచంద్రపురం,వాస్తవ తెలంగాణ న్యూస్:రామచంద్రపురం పట్టణంలో సాయి నగర్ కాలనీ నందు పంచముఖ ఆంజనేయ దేవాలయంలో ఘనంగా శ్రీరామ నామమి వేడుకలు నిర్వహించడం జరిగింది. ముందుగా భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గృహమునందు శ్రీరాముల విగ్రహాలు ఊరేగింపుగా తీసుకువచ్చి దేవాలయం నందు కళ్యాణ మహెూత్సవం జరిపించడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అంజిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి దంపతులు, దేవేందర్ రెడ్డి దంపతులు, మైపాల్ రెడ్డి దంపతులు, కాలనీవాసులు దేవాలయ కమిటీ సభ్యులు, వారి సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ కృష్ణసేన యువజన సంఘం ఆధ్వర్యంలో బెల్లం పానకం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ




మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్:మేడ్చల్ పట్టణంలో గల మహవీర్ చౌరస్తా వద్ద శ్రీ కృష్ణ సేన యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అదే ఉత్సాహంతో యువకులు నిర్వహించిన బెల్లం పానకం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పానకం పంపిణీ చేసిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని యువత ప్రతి కార్యక్రమంలో ముందుండాలని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేశారు. కార్యక్రమంలో బోయిని శ్రీనివాస్ యాదవ్,అత్వెల్లి రేవంత్ గౌడ్, పెంజర్ల సాయి బాబు యాదవ్, బత్తుల అజయ్ యాదవ్, చెర్వుకొమ్ము సాయి కిశోర్ గౌడ్, బత్తుల ప్రేమ్ కుమార్ యాదవ్, కొమురవెల్లి వంశీ గుప్తా,అత్వెల్లి శివ కుమార్ గౌడ్,గుజ్జిల కుందన్,శివనంధి ,ప్రశాంత్, సఘునాల సాయి మనోజ్, పెంజర్ల ఎల్లేష్ యాదవ్,పెంజర్ల బాల నర్సింహ్మ యాదవ్ శ్రీ కృష్ణ సేన యువజన సంఘం సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరు కావాలని కెసిఆర్ కి ఆహ్వానం



మేడ్చల్ వాస్తవ తెలంగాణ :తన సోదరుడి కుమారుడి వివాహానికి హాజరు కావాలని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్ కలిశారు. బుధవారం మాజీ సిఎం కెసిఆర్ నివాసానికి దయానంద్ యాదవ్ తో పాటు మేడ్చల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్ తో కలిసి వెళ్ళి వివహక పత్రికను అందజేశారు. ఈ నెల 21వ తేది ఆదివారం శామీర్ పేట్ మండలంలోని అలియాబాద్ చౌరస్తాలో గల సిఎంఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగే దయానంద్ యాదవ్ సోదరుడి కుమారుడు ప్రశాంత్ యాదవ్ వివాహానికి హాజరు కావాలని వివాహక పత్రిక ఆందజేయడం జరిగిందని దయానంద్ యాదవ్ తెలిపారు.

## తూప్రాన్ రాములోరికి ఉడుతభక్తి చాటిన మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ గడ్డ పై వెలసిన శ్రీ సీతారాముల కళ్యాణం కు ఉడుతా భక్తి ప్రపత్తులతో ఉ దారత చాటారు. మామిళ్ళ జ్యోతి కృష్ణ తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మరియు దేవాలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ముత్యాల పందిరి గడప దేవేందర్, పల్లకి చావా దాత కొడిపాక నారాయణ కౌన్సిలర్, అన్న ప్రసాదం ఆర్య వైశ్య సంఘం, తూప్రాన్ రాములవారిదేవాలయం కు 25000. రూపాయల పర్మినెంట్గా సౌండ్ సిస్టం ను చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ దాత చైర్మన్ కు అందజేశారు, బాజేవాసు టెంటు దాత. జమాల్పూర్ నర్సోజ్ ఆర్కెస్ట్రా దాత, ఉప్పల వినోద్ కుమార్ 25000 రూపాయలు గుడికి దాత, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలంమధు ముదిరాజ్. నందాల శ్రీనివాస్ వైస్ చైర్మన్. రవీందర్ గుప్తా కౌన్సిలర్, జిన్నా భగవాన్ రెడ్డి కౌన్సిలర్,రాజు కౌన్సిలర్ రావెల్లి,నరసింహులు, నాగరాజ్ గౌడ్, ఉమర్, నారాయణ ,పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ దీపాలతో శ్రీరామ మందిరం ముస్తాబు.

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా.సదాశివపేటలోని శ్రీరామ మందిరం శ్రీరామ నవమి వేడుకలకు ముస్తాబయింది. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు ఈనెల 17వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు సీతారాముల కళ్యాణం జరుగుతుందని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. సీతారాముల కళ్యాణం మూసిన తర్వాత ఇక్కడ స్వామివారి కళ్యాణం చేయడం ఆనవాయితీ. అందుకని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని చుట్టుపక్కల గ్రామాల నుండి రామ మందిరానికి వచ్చేసి రాముని యొక్క కళ్యాణాన్ని తిలకించాలని తెలిపారు..



## శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం శ్రీ సీతారాముల కళ్యాణం మహెూత్సవ వేడుకలు



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో శ్రీరామనవమి సీతారాముల కళ్యాణం అందరూ పాల్గొని తదుపరి స్వామివారి తీర్థ ప్రసాదాలు తీసుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మందిరం అర్చకులు మందిరం అర్చకులు మరియు ఆలయ కమిటీ పాల్గొన్నారు స్వామి వారి కళ్యాణం చేయడం అలవాయితి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు కమిటీ కార్యకర్తలు శివకోటి స్వామివారు ఇటు భగవత్ సేవలో తామెల్లరు తన మన ధనములతో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి కృపకు పాత్రులు కాగలరని ప్రార్థన



## నామినేషన్ ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్.

సంగారెడ్డి వాసవి తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో జహీరాబాద్ పార్లమెంట్ కు సంబంధించిన నామినేషన్ ఏర్పాట్లను అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ బుధవారం పరిశీలించారు. నామినేషన్ కేంద్రం వద్ద ఏర్పాటు చేయాల్సిన బందోబస్తు గురించి పోలీసులు అధికారులతో చర్చించారు అభ్యర్థులకు సూచనలు ఇచ్చేందుకు హెల్ప్ డెస్కను కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. పోలీసులు వారి విధి విధానాలు తప్పకుండా మర్చిపోవద్దని తెలిపారు.

## కోనాయిపల్లి గ్రామంలో పల్లకి సేవ, అన్నదాన కార్యక్రమం: రాష్ట్ర నాయకులు భాషాపైన చంద్రశేఖర్ ముదిరాజ్



మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా మనోహరబద్ మండలం కొనాయిపల్లి గ్రామంలో బుధవారం రోజున గ్రామంలో పల్లకి సేవ , అన్నదాన కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు భాషాబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ నిర్వహించారు. కోనాయిపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారికి పత్తి ప్రత్యేక పూజలు నిర్వహించి , గ్రామంలో పల్లకి సేవ ఊరేగింపు నిర్వహించారు, అనంతరం భాష పైన చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం భాషబోయిన కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ యొక్క అన్నదానం కార్యక్రమం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ వీర ఆంజనేయస్వామి ఆలయం వద్ద నిర్వహించడం చేయడం జరిగిందని తెలిపారు. పేద కుటుంబీకులకు అన్నదానం చేస్తే మనకు దేవుడు కరుణిస్తాడని వారి యొక్క ఆలోచన అని వారు వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉండాలని ఈ యొక్క అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ భాష పోయిన ప్రభావతి నర్సింలు , మాజీ వార్డు సభ్యులు, పోతరాజు మల్లేష్, మన్నే గణేష్, పాండు, భాష బోయిన భాస్కర్, దుర్గం బాలేష్, తిరుమనీ తిరుపతి, భూస రమేష్, శ్రీ వీరాంజనేయ స్వామి భక్త హనుమాన్ మాల ధారణ స్వాములు , గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు అని తెలిపారు

# జిల్లా కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డిలో శ్రీ జ్యోతిర్వాసు విద్యాపీఠం నిర్వాణలో సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాపీఠం సభ్యులు మీనా రాము దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగినది ప్రభుత్వ ఆసుపత్రిలోకి వచ్చే గర్భిణీలు, బాలింతలు రోగులకు వారి బంధువులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ప్రతి బుధవారము ఈ యొక్క అన్నదానం చేయడం జరుగుతుందని మీనా రాము దంపతులు తెలిపారు. పేద కుటుంబీకులకు అన్నదానం చేస్తే మనకు దేవుడు కరుణిస్తాడని వారి యొక్క ఆలోచన అని వారు వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉండాలని ఈ యొక్క అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# నామినేషన్ ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో జహీరాబాద్ పార్లమెంట్ కు సంబంధించిన నామినేషన్ ఏర్పాట్లను అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ బుధవారం పరిశీలించారు. నామినేషన్ కేంద్రం వద్ద ఏర్పాటు చేయాల్సిన బందోబస్తు గురించి పోలీసులు అధికారులతో చర్చించారు అభ్యర్థులకు సూచనలు ఇచ్చేందుకు హెల్ప్ డెస్కను కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. పోలీసులు వారి విధి విధానాలు తప్పకుండా మర్చిపోవద్దని తెలిపారు.

# నేడు మెదక్ లో బిజెపి నామినేషన్కు భారీగా తూప్రాన్ నాయకులు.



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు నామినేషన్ సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ నుండి సుమారు 50 వాహనాలు 100 బైక్లలో ర్యాలీగా మెదక్ వరకు కార్యకర్తలు నాయకులు నామినేషన్ కి తరలివెల్లనున్నారు అని తూప్రాన్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు భూమన్న గారి జానకిరామ్ ఆధ్వర్యంలో తూప్రాన్ నుండి భారీగా కార్యకర్తలను తరలిస్తున్నామని ప్రతి బూత్ స్థాయి కార్యకర్త అభిమానులు భారీగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# కన్నుల పండుగగా సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : శ్రీరామనవమి సందర్భంగా సీతారామచంద్ర స్వాములవారి కళ్యాణోత్సవాలు తూప్రాన్ మనోహరాబాద్ మండలాలలో కన్నుల పండుగగా జరిగాయి మున్సిపల్ కేంద్రమైన తూప్రాన్ లో చైర్మన్ జ్యోతి కృష్ణ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ ఆలయ చైర్మన్ బజారు రవీందర్ గుప్త మరియు దాతల సహాయ సహకారాలతో కన్నుల పండుగగా సీతారామ చంద్ర స్వామి కళ్యాణోత్సవం జరిగింది వేద బ్రాహ్మణులు ఉదయ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాన్ని జరిపించారు మామిళ్ళ కృష్ణ సీతారామచంద్ర స్వామికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలన సమర్పించారు శివాలయం నుండి బజభజంత్రీలు భజనలతో ఊరేగింపుగా తీసుకెళ్లి రామాలయం వద్ద ఏర్పాటుచేసిన వేదికపై సీతారామచంద్రస్వామిని వెదుకపై ఉంచారు అనంతరం భక్తులపత్తులతో ఉదయ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో వేదము మంత్రాలుతో కళ్యాణ ఉత్సవాన్ని జరిపించారు ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల ప్రజలు హాజరయ్యారు తూప్రాన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు ముత్యాల పందిరి గడప దేవేందర్, పల్లకి సేవ కౌన్సిలర్ కొడిపాక నారాయణ కౌన్సిలర్, అన్న ప్రసాదం ఆర్య వైశ్య సంఘం, తూప్రాన్ రాములవారిదేవాలయం కు 25000. రూపాయల పర్మినెంట్గా సౌండ్ సిస్టం ను చందాయిపేట మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ ఆలయ చైర్మన్ కు అందజేశారు, బా దె వాసుదేవ్ టెంటు ను జమాల్పూర్ నర్సోజ్ ఆర్కెస్ట్రా దాత, ఉప్పల వినోద్ కుమార్ 25000 రూపాయలు గుడికి విరాళం ఇచ్చారు ఈ కార్యక్రమానికి, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలంమధు ముదిరాజ్. ఆంక్ష రెడ్డి భగవాన్ రెడ్డి కౌన్సిలర్,రాజు ,, నాగరాజ్ గౌడ్,, సరాఫ్ సతీష్ గుమ్మడి శ్రీనివాస్ రేపల్లె శంకర్,పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని రామప్పటవ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది అలాగే మనోహర్ మండల కేంద్రం లో మరియు కూచారం గ్రామంలో కలకల్ గ్రామంలో పుర ప్రముఖుల వేద పండితుల ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం కనుల పండుగ జరిగింది అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అన్నప్రసాదాన్ని అందజేశారు

# సీతారామ చంద్ర స్వామి కళ్యాణవేడుకలో పాల్గొన్న గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బ్రదర్స్



- నేత్రపర్వం నీలమేఘశ్యాముని కళ్యాణోత్సవం
- పట్టు వస్త్రాలను బహుకరించిన మంత్రి పొంగులేటి, మాధురి దంపతులు
- పాల్గొన్న సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు

ఖమ్మం వాస్తవ తెలంగాణ :తక్కువేమి మనకు రాముండొక్కడుండు వరకూ. అందరి బంధువు... ఆదుకునే ప్రభువు... భద్రాచల రామయ్య కళ్యాణ మహోత్సవాన్ని అభిజిత్ లగ్నంలో కనుల పండువగా నిర్వహించారు. నేత్రపర్వంగా సాగిన ఈ తంతులో తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు హాజరై నీలమేఘశ్యాముని కళ్యాణోత్సవానికి పట్టు వస్త్రాలను బహుకరించారు. మంగళ వాయిద్యాలు... వేదవండితుల మంత్రోచ్చరణల నడుమ జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకను లక్షలాది మంది భక్తులు తిలకించి పులకించారు. ఈ కళ్యాణ క్రతువును మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు కూడా హాజరై వీక్షించారు.

# బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు గెలిచేది లేదు చచ్చేది లేదు , మల్కాజ్గిరి సీటు మాదే : మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి: మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి తో కలిసి బుధవారం మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని ఆనంద్ బాగ్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వజ్రేష్ యాదవ్, ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కునా శ్రీశైలం గౌడ్, హరి వర్ధన్ రెడ్డి, జోష్న లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ ఇటు మల్కాజ్గిరిలో ఆటు కేంద్రంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బ్రతకండి బ్రతికించండి అనే సిద్ధాంతం గల పార్టీ అని, కాంగ్రెస్ పార్టీలో అందరికీ మంచి జరుగుతుందని ఇతర పార్టీల ఒంటెద్దు పోకడ ఉండదని అన్నారు. ప్రజలకు మంచి చేయడానికి రాజకీయాల్లో మార్పు రావాలని,గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో వ్యవస్థను పాడుచేసి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు లంచాలకు నాంది పలుకారని, అలాంటి తప్పులు కాంగ్రెస్ పార్టీ హయంలో చెల్లవని మైనంపల్లి అన్నారు. మల్కాజిగిరి ప్రజలు చేత గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మీడియా ద్వారా ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ యాదవ్ మాట్లాడుతూ, సామాజిక మద్యమాల్లో బిజెపి హల్చల్ తప్ప ప్రజల్లో బిజెపికి ఎటువంటి ఆదరణ లేదని అన్నారు. తాను ప్రచారంలో ప్రతి పది మందిలో ఎనిమిది మంది కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని మల్కాజ్గిరిలో కచ్చితంగా గెలిచేది తానే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్,జితేంద్ర నాథ్,నాయకులు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,సతిష్ కుమార్,గుండా నిరంజన్,బి కె శ్రీనివాస్,డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, ఉమేష్ సింగ్, వినోద్ యాదవ్,పంజా శ్రీనివాస్ యాదవ్, పిట్ల శ్రీనివాస్, సంతోష్ రాందాస్, సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, సనాది శంకర్,కన్నెమల నాగరాజు,పిట్ల నాగరాజు,ఫారూక్,ఫరీద్,తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండగగా సీతారాముల కళ్యాణం వేడుకల్లో పాల్గొన్న జొన్నలగడ్డ రవి దంపతులు



కూసుమంచి వాస్తవ తెలంగాణ: కూసుమంచిలో :జగదానంద కారకుడు, జగదభిరాముడు, భక్తకోటి తీరొక్క పేరుతో పిలుచుకునే శ్రీ సీతా రాములోరి కల్యాణ వేడుక కూసుమంచిలో కనుల పండువగా సాగింది. అభిజిత్ లగ్నంలో రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు. గ్రామస్తుల పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేవదేవుడి కల్యాణవైభోగాన్ని కనులారా వీక్షించిన భక్తజనం పులకించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గుండా రవీందర్ రెడ్డి సర్పంచ్ మోహన్ గుండా దామో దామోదర్ రెడ్డి బెల్లంకొండ వెంకన్న తంగళ్ళ చంద్రయ్య భూపాల్ రెడ్డి దేవస్థానం కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు

# గుంటు మల్లేశ్వర స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు



ఖమ్మం వాస్తవ తెలంగాణ: ఖమ్మం నగరంలోని 3 టౌన్ ప్రాంతం శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి ఆలయం పక్కన గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించి స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు పెద్దలు తుమ్మల నాగేశ్వర గారు విచ్చేసి సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులు తీసుకొని భక్తులను ఉద్దేశించి తెలంగాణ రాష్ట్రంలో మీ అందరి కోరిక మేరకు రామరాజ్యం వచ్చింది ఈ రామరాజ్యంలో ప్రజలందరూ సుఖం, సంతోషం తో ఉండాలని ఆకాంక్షించారు ఆ భద్రాద్రి సీతారామచంద్ర స్వామి వారి సాక్షిగా ప్రజల కష్టసుఖాల్లో నిరంతరం ఉంటానని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు ఎర్రం బాలగంగాధర్ తిలక్, సిటీ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్, దండా శివరామ కృష్ణ,భోజడ్ల సత్యనారాయణ ,జానీ మియా సాయి కిరణ్ ,బాలిని శీను నాగరాజు 46 డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు, ఎమ్మే రామకృష్ణ , మేకల అశోక్ చిట్టెంశెట్టి శ్రీనాథ్ నాయుడు, డి అశోక్ మరియు కళ్యాణ నిర్వాహకులు మహంకాళి మల్లికార్జున్ లక్ష్మణరావు దాచేపల్లి గురు ప్రసాద్ కేశ గాని రవి తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధుల గుట్ట పై కళ్యాణ మహోత్సవానికి తలంబ్రాలు మోసిన

## -ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



ఆర్మూర్ ఏప్రిల్ 17 వాస్తవ తెలంగాణ న్యూస్ :శ్రీరామనవమి సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పలు ఆలయాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఉదయం ఎమ్మెల్యే కార్యాలయం ముందు గల నాగలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. అనంతరం సిద్దుల గుట్టపై సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కళ్యాణ మహోత్సవానికి తలంబ్రాలు మోయడం జరిగింది ఆలయ అర్చకులు ఎమ్మెల్యే చే ప్రత్యేక పూజలు చేయించారు అనంతరం గోవింద్ పెట్ లో సీత రాముల కళ్యాణం లో పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ గడప లోపల కులాలు అని గడప దాటితే హిందువులం అని ప్రతి ఒక్కరూ గ్రహించాలి అని ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు అని పార్టీకతీతంగా దేవాలయాల్లో పూజలు గుళ్ళు ఉండాలని ఎమ్మెల్యే గా ప్రతి ఒక్కరినీ గౌరవిస్తాను అని రామ నామంతో ప్రపంచం మార్మగుతుందని ప్రతి ఒక్కరు మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించే విధంగా వివరించాలని పిల్లలకి ఇచ్చే సంస్కృతి మనల్ని కాపాడుతుందని అతి గొప్ప ధర్మం హిందూ ధర్మం అని అన్నారు,అనంతరం కమన్ పల్లి, పీప్రి ,మంథని, దెగం,మాచర్ల గ్రామంలో సీతారాముల కళ్యాణం లో పాల్గొన్నారు,ఎమ్మెల్యే తో పాటుఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లి కన్వీనర్ పలిపు రాజు,కంచెట్టి గంగాధర్,కళిగొట్ గంగాధర్,రోహిత్ రెడ్డి ,మందుల బాలు తదితరులు పాల్గొన్నారు

# రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జహీరాబాద్ పార్లమెంట్ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి మచ్చెందర్



వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో కల్హేర్ మండలం పరిధిలో మార్డి గ్రామంలో జహీరాబాద్ పార్లమెంట్ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి మచ్చెందర్ బుధవారం శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రపు సుశీల అంజయ్య, నాగిరెడ్డి,ఉప్పరి తుకారాం, సాయిలు గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి





ఎల్బీనగర్: ఏప్రిల్:17 :వాస్తవ తెలంగాణ న్యూస్:శ్రీ రామ నవమి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సతీమణి కమల సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్మారెడ్డి, ఆయన సతీమణి రజనిరెడ్డి తదితరులు హాజరై శ్రీ సీతారాముల ఆశీస్సులు పొందుతారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు,డివిజన్ల అధ్యక్షులు, ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ మెజారిటీతో మెదక్ ఎంపి గా గెలిపించండి. తూప్రాన్ అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తా



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని శ్రీరామచంద్రుడు సుఖ సంతోషాలతో ఏ లోటు లేకుండా ప్రజా పాలన కొనసాగేటట్లు దీవించాలని శ్రీరాముని ప్రార్థించానని మెదక్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు తెలిపారు తూప్రాల్లో రామాలయం వద్ద జరిగిన సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి వచ్చిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు శ్రీరాముని దయ మెదక్ ప్రజల దయ తన మీద ఉండాలని తాను ఎంపీగా భారీ మెజారిటీతో గెలవాలని దేవుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు పథకాలలో ఆరు ఐదు పథకాలు ఇప్పటికే అమలు చేస్తున్నామని ఇందిరమ్మ పాలన రేవంత్ రెడ్డి పాలన సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు సీతారామచంద్రస్వామి దర్శించుకుని అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆంక్ష రెడ్డి మహిపాల్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ వై చైర్మన్ నందాల శ్రీనివాస్ ఆలయ చైర్మన్ బజారు రవీందర్ వేద పండితులు ఉదయ్ కుమార్ శర్మ కౌన్సిలర్లు జ్యోతి రవీందర్ నారాయణ గుప్తా నాయకులు రేపల్లె శంకర్ గుమ్మడి శ్రీనివాస్ కుమార్ భాగ్యరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గండిపాలెం లో విజయ సంకల్ప యాత్ర

## మాజీ ఎంపిటీసీ పాముల రమణయ్య ఆధ్వర్యంలో



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం పంచాయతీలో మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మేకపాటి విజయ సంకల్ప యాత్రలో భారీ సంఖ్యలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిలను, ఎంపీగా విజయసాయిరెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరుతున్న ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకుడు సీతారామపురం మాజీ జెడ్పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పి సి అల్లూరు రాజు, దేవి శెట్టిపల్లి మాజీ సర్పంచ్ రేనాటి సుధాకర్ నాయుడు, ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి కల్లూరి రాజారెడ్డి తదితరులు.

# ఉదయగిరి మండలం వెంగళరావు నగర్ లో జగనన్న ప్రభుత్వం కి జై కొట్టిన ముస్లిమ్ సోదరులు... ముస్లిమ్ లకి సంభందించిన 20 కుటుంబాలు మొత్తం తేదేపా నుండి వైసీపీ లో చేరిక.

..



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి మండల పరిధిలోని వెంగళరావు నగర్ లో తెదేపా కి బిగ్ షాక్ తగిలింది.. ఇన్నిరోజులు తెదేపా లో ఉన్న ముస్లిమ్ కుటుంబాలు మొత్తం శనివారం వెంగళరావు నగర్ లో షేక్ హనీఫ్ నివాసం వద్ద తెదేపా నుండి వైకాపా లో చేరారు. వీరందరి కి ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి సాదరంగా ఆహ్వానిమ్చారు.. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ బావ ని గెలిపించాలని తపన పడుతున్న పురందేశ్వరి ముస్లిమ్ లకి 4 శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామనడం సబబు కాదని తెలిపారు.. పార్టీ లో యస్ కె . ఖాదర్ బాష, హనీఫ్, ఉమర్, ఖాజా హుస్సేన్, అహ్మద్ బాష తదితరులు కుటుంబాలు చేరారు. ఈ కార్యక్రమం లో మూలె వినయ్ కుమార్ రెడ్డి, కన్వీనర్ సిఎం. ఓబుల్ రెడ్డి, జడ్పిటిసి మోడి రామాంజనేయులు, అక్కి భాస్కర్ రెడ్డి, సీతారామ పురం మండలం నాయకులు దుగ్గిరెడ్డి గురవారెడ్డి, పి సీ అల్లూరు రాజు వెంగళరావునగర్ సర్పంచ్ తిరుపతయ్య వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా చెంచురామయ్య వర్ధంతి



ఉదయగిరి ఏప్రిల్ 13 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మాజీ శాసన సభ్యులు గండిపాలెం జలాశయ సాధన కర్త స్వర్గీయ పొన్నెబోయిన చెంచు రామయ్య 22వ వర్ధంతిని శనివారం చెంచు రామయ్య నగర్ లో ఘనంగా నిర్వహించారు. మాజీ జిల్లా పరిషత్ ఛైర్మెన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నె బోయిన చెంచల బాబు యాదవ్ తండ్రి గారైన చెంచు రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన పలువురు నాయకులు, ప్రముఖులు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గానికి మొదటి బి సి శాసన సభ్యులు అయిన చెంచురామాయ్య అప్పట్లోనే ఈ ప్రాంత రైతుల పరిస్థితి గుర్తించి గండిపాలెం జలాశయం నిర్మాణానికి చేశారని 1972నుంచి 1982వరకూ ఆయన శాసన సభ్యునిగా పనిచేసారని పట్టిన పట్టు వీడకుండా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మంజూరు చేయించి 1975 వ సంవత్సరం ఆగస్టు నెలలో శంకుస్థాపన చేయించారని అన్నారు. 1979లో రెండు టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు పూర్తి అయిందని దాని ఫలితంగా 18 వేల ఎకరాలు వరికుంటపాడు, ఉదయగిరి మండలాల్లో ఆయకట్టు పారుదల రావడంతో పాటు 35 గ్రామాలకు తాగునీటి సమస్య కూడా తీరిందని తెలిపారు. 2002లో ఆయన కన్నుమూసిన అనంతరం 2004 సంవత్సరంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిందని 2005 సంవత్సరంలో గండిపాలెం ప్రాజెక్టుకు పొన్నెబోయిన చెంచురామయ్య జలాశయంగా నామకరణం చేశారని ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో కొనసాగిన ఏ శాసనసభ్యులు కూడా నియోజకవర్గ ప్రజలకు శాశ్వతమైన పని చేయలేదని ఒక్క చెంచు రామయ్య మాత్రం ఉదయగిరి నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.

# కేక పుట్టించిన కేజీబివి

**కార్పొరేట్ కళాశాలలకు హొదీటుగా అత్యుత్తమ ఫలితాలుహొ**

**ఉత్తమ క్రమశిక్షణ హొకారణమంటున్న విద్యావేత్తలు**




హొమర్రిపాడు.(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రం మర్రిపాడు లోని ప్రభుత్వ కెజిబివి కళాశాల సత్తా చాటింది కార్పొరేట్, ప్రైవేటు కళాశాలలకు దీటు గా ఫలితాలను సాధించి ఔరా అనిపించింది . కళాశాల లోని విద్యార్థునీలు పట్ల కేజీబివి ప్రిన్సిపాల్ సిహెచ్ లక్ష్మి దేవి సూచనలతో టీచర్ల తీసుకున్న క్రమశిక్షణ చర్యలే కేజీబివి ఇంటర్ లో ఉత్తమ ఫలితాలకు కారణమని విద్యావేత్తలు విశ్లేషిస్తున్నారు. నాడు%--%నేడు కింద ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలను కల్పించిన ప్రభుత్వం కేజీబివి ని కూడా అభివృద్ధి చేసిందని ప్రభుత్వాన్ని ప్రశంసిస్తున్నారు. ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థునుల తల్లిదండ్రులు టీచర్ల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.కేజీబీవీ విద్యార్థినులు మొదటి సంవత్సర్సనికి సంబంధించి మొత్తం 20మంది పరీక్షలకు హాజరుకాగా 17 మంది ఉత్తమ ఫలితాలతో ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థిని స్పందన 486/500 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచింది.ద్వితీయ సంవత్సరానికి సంబంధించి మొత్తం 23 మంది పరీక్షలకు హాజరుకాగా 21 మంది ఉత్తీర్ణలై 91.3 % శాతం ఉత్తీర్ణత సాధించారు ఎస్. కె చస్మా 925/1000 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచింది.విద్యార్థినులను ప్రిన్సిపాల్ లక్ష్మి దేవి టీచర్లు కళ్యాణి మేడం అభినందించారు.

# చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేయండి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్



నెల్లూరు, ఏప్రిల్ 13( వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):-సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దులు, ఇతర ప్రధాన మార్గాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద తనిఖీలను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. శనివారం వెంకటాచలం సమీపంలోని టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన స్టాటిటికల్ సర్వయివల్ టీం చెక్‌పోస్టును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాత్రివేళల్లో కూడా తనిఖీలను ముమ్మరంగా చేపట్టాలని, ముఖ్యంగా ట్రాన్స్‌పోర్టు వాహనాలను, లారీలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎస్ఎస్‌టి టీమ్ లీడర్ కళారాణిని ఆదేశించారు. ఆర్టీసీ బస్సులను కూడా తనిఖీ చేయాలన్నారు. ఎటువంటి అనుమతి లేకుండా రవాణా చేసే పార్శిళ్లను తనిఖీ చేసి సీజ్ చేయాలన్నారు. ప్రతి పార్శిల్‌కు బిల్లులను సరిచూడాలన్నారు. కలెక్టర్ వెంట డిఎస్పీ వీరాంజనేయరెడ్డి, సిఐ అంకమరావు వున్నారు.

# అడవుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి మండలంలోని కృష్ణంపల్లి ఆర్లపడియ గ్రామాల్లో శుక్రవారం అటవీ శాఖ అడవుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు అడవులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు వేసవి కాలంలో అడవులు అగ్నికి ఆహుతి కాకుండా కాపాడుకోవాలని అన్నారు అడవులను పరిరక్షించుకుంటే సకాలంలో వర్షాలు పడతాయని వాతావరణ కాలుష్యం ఉండదన్నారు ఈ సందర్భంగా కృష్ణం పల్లె బీట్ ఎఫ్ ఎస్ ఓ మునీర్ తెలిపారు

# ఉదయగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు




ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మండల కేంద్రమైన ఉదయగిరి పట్నంలోని ఏ ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో తమ సత్తా చాటారు శుక్రవారం ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాలలో కళాశాలకు చెందిన జూనియర్ ఇంటర్ విభాగాలలో 76% సీనియర్ ఇంటర్ విభాగాలలో 98 శాతం ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ మధు కిరణ్ అధ్యాపకులు రమణ విద్యార్థులను అభినందించారు

# నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ ఎస్పీ



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఉదయగిరిలోని నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఏఆర్ అడిషనల్ ఎస్పీ నోడల్ అధికారి జి శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన నామినేషన్ కేంద్ర పరిసర ప్రాంతాలు పరిశీలించారు ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ కుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు నామినేషన్ వేసే క్రమంలో తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నెహ్రూ బాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ నిర్వహణలో పివో, ఏపీవోల పాత్ర కీలకం





## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు, ఏప్రిల్ (వాస్తవ తెలంగాణ ప్రతినిధి):-సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నిర్వహణలో ప్రిసైడిరగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడిరగ్ అధికారుల (పీవో/ఏపివో) పాత్ర ఎంతో కీలకమని, ఎటువంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ విధులను నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ పోలింగ్ అధికారులకు సూచించారు.శనివారం వెంకటాచలం సమీపంలోని క్యాబా ఇంజనీరింగ్ కళాశాలలో పివో, ఏపివోలకు నిర్వహిస్తున్న పోలింగ్ శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. శిక్షణ ఇస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, పోలింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని, శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని అన్ని సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సుమారు 480 మంది పివోలు, ఏపివోలు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈనెల 15న మరో విడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కలెక్టర్ వెంట సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసు, ఎఆర్‌వో పూర్ణచంద్రరావు, డిటి మురళీ వున్నారు.

# మాల మహానాడుయూత్ ప్రెసిడెంట్ గా మద్దాల పవన్



( వాస్తవ తెలంగాణ ) పెడన: మాల మహానాడు కృష్ణాజిల్లా యూత్ ప్రెసిడెంట్ గా మద్దాల పవన్ నియమించినట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు నత్త యోనరాజు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పవన్ కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెనమలూరు నియోజకవర్గం పరిశీలకులు యడ్లపల్లి రామ్ సుధీర్, గూడూరు ఎంపీపీ సంఘ మధుసూదన రావు, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు

# మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని

## అధికారంలోకి తెచ్చుకుందాం -కరణం గీతా



బాపట్ల జిల్లా చీరాల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి చీరాల మునిసిపాలిటీ 29వ వార్డులో చీరాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ కి మద్దతుగా ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయవసిందిగా గడప గడపకు వెల్లి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించిన.కరణం గీతా....గోరంట్ల సుధరాణి ..ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కొండ్రు బాబ్జీ,వైస్ చైర్మన్ బొనిగల జై సన్ బాబు,29వ వార్డు కౌన్సిలర్ బత్తుల అనిల్,కంపా అరుణ్,కీర్తి వెంకట్రావు,సల్లూరి అనిల్, వాసిమల్ల బ్రదర్స్,జనరల్ సెక్రటరీ తుమ్మ బుజ్జి,కుంచాల శ్రీనివాసరావు, కట్టా రాము,విజయలక్ష్మీ,ఇందేటి దుర్గాప్రసాద్,తన్నీరు రామయ్య, వెంకటేశ్వర్లు,పెద్దబ్బాయి, తుమ్మ శ్రీను,తుమ్మ వెంకటేష్,జొన్నాదుల శ్రీను, ప్రసాద్,కుంచాల ఘంటసాల,రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత రాజశేఖర్,10వ వార్డు కౌన్సిలర్-క్లస్టర్-2 మహిళా అధ్యక్షురాలు,గోలి స్వాతి రవి, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఫాతిమా,చీరాల మండలం మహిళా అధ్యక్షురాలు శీలం వెంకటేశ్వరమ్మ, ఆకురాతి సుకీర్తన,వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు,మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

Publisher,Owner by:**CHINTHALA RAMAKRISHNA,H**.No.9-17/2A Mandal,: **GUMMADIDLA** Dist:SANGAREDDY,T.Štate 502313.
Editor:**CHINTHALA RAMAKRISHNA**,Printer :**MALLIKARJUNANAGAR**.D.No.465/1Mandal,:**GUMMADIDLA** Dist: SANGAREDDY, TS,.**RNI NO:TELTEL/2022/81794.**Phone :8499902850